# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ లిమిటెడ్

APSSDC

రిజిస్టర్డ్ కార్యాలయము : డోర్ నెం. 4-150, ప్రసాదంపాడు, రామవరప్పాడు పోస్ట్, విజయవాడ-521108

నెం.: SSDC/QC/Auction/2019-20 తేది: 02.01.2020

## వేలం ప్రకటన

AP సీడ్స్ Head Office చే వేలం ద్వారా మొలక శాతం తగ్గిన మినుములు (LBG-752) విత్తనములు అమ్ముటకు APSSDC Ltd., విజయవాడ వారు ఉద్దేశిస్తున్నారు.

| క్రమ సంఖ్య | యూనిట్ | పరిమాణం క్వింటాళ్ళలో | వేలం తేది |
|---|---|---|---|
| 1 | గన్నవరం | 2451.12 | 10.01.2020 |
| 2 | గుంటూరు | 438.26 | |
| 3 | ప్రకాశం | 27.64 | |

ఆసక్తిగల బిడ్డర్లు / వారి ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గన్నవరం, గుంటూరు మరియు ఒంగోలు యూనిట్లలో నిల్వ చేయబడిన స్టాకులను తేది. 03.01.2020 నుండి 09.01.2020 వరకు అన్ని పని దినములలో ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోవచ్చును. ధరావత్తు (EMD) వివరములు, ఇతర నియమ నిబంధనలు, స్టాకులున్న ప్రదేశం కొరకు వెబ్‌సైట్‌లు: **www.apseeds.in** నందు చూడవచ్చును. సంప్రదించవలసిన ఫోన్ నెం.: **09000005316.**

సం/- (V.C. & మేనేజింగ్ డైరెక్టర్)

# ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ.
## ప్రధానకార్యాలయము, ప్రసాదంపాడు, విజయవాడ.

## టెండరు షెడ్యూలు మరియు నిబంధనలు

1. శుద్ధిచేసిన మొలకరాని మినుము విత్తనములు కొనుగోలు కొరకు టెండరు వేయదలచినవారు ధరావత్తుసొమ్ము ఈ క్రింది విధముగా టెండరుతోపాటు డ్రాఫ్టు రూపములో ఏ. పి. ఎస్. ఎస్. డి. సి. లిమిటెడ్, విజయవాడ పేరున డి.డి. తీసి తేది 10.01.2020 మధ్యాహ్నం 1గం. లోపుగా విజయవాడ రిజిష్టర్ ఆఫీసు నందు టెండరు బాక్స్ లో వేయవలెను.

<u>ధరావత్తు సొమ్ము వివరములు:</u>

| వరుస సంఖ్య | సరుకు వున్న ప్రదేశం | సరుకుల వివరములు | పరిమాణము (క్వింటాల్లో) | ధరావత్తు ( రూపాయలలో ) |
|---|---|---|---|---|
| 1. | గన్నవరం | మినుములు LBG-752 | 500.00 | 2,00,000/- |
| 2. | | | 500.00 | 2,00,000/- |
| 3. | | | 500.00 | 2,00,000/- |
| 4. | | | 500.00 | 2,00,000/- |
| 5. | | | 451.12 | 2,00,000/- |
| 6. | గుంటూరు | మినుములు LBG-752 | 438.26 | 2,00,000/- |
| 7. | ఒంగోలు | మినుములు LBG-752 | 27.64 | 10,000/- |

2. టెండరులో పాల్గునేవారు కావలసిన పరిమాణమునకు రేటు క్వింటాలు ఒక్కింటికి తెలుపవలెను. జి. ఎస్. టి. నెం. కలిగినవారు మాత్రమే టెండరులో పాల్గొనవలెను. లెటర్ హెడ్ కూడా జతపరచవలెను.

3. నిబంధనల ప్రకారము చెల్లించవలసిన GST (5%) మరియు AMC (1%), ట్రాన్స్‌పోర్ట్, తూకము, ఎగుమతి, దిగుమతి జట్టుకూలి వగైరాలు టెండరు లబ్దిదారుడే చెల్లించవలెను.

4. టెండరు లబ్దిదారునకు సంచి తో సహా తూకం వేసి గోనె సంచి బరువు కలిపి నికర బరువుగా లెక్కించి ఎక్స్‌గోడౌన్ గా ఇవ్వబడును. (అనగా గన్నవరం, గుంటూరు మరియు ఒంగోలు గోడౌన్లలో ఉన్నది ఉన్నట్టుగా) కావున సంచితో రేటును క్వింటాలుకు తెలుపవలెను.

5. టెండరు ఫారములు 10.01.2020 తేది మధ్యాహ్నము గం.12.00 వరకు అమ్మబడును. పూర్తి చేసిన టెండరు ఫారములు ది. 10.01.2020వ తేది మధ్యాహ్నము గం.1-00 వరకు స్వీకరించబడును మరియు అదేరోజు మధ్యాహ్నము గం.2-30 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు ఫారములు మరియు నిబంధనలు రూ.1,000/- (జి. ఎస్. టి. తో కలిపి) చెల్లించి విజయవాడ ప్రధాన కార్యాలయము నందు పొందవచ్చును. టెండరులో గిట్టుబాటు ధర రానియెడల బహిరంగ వేలం వేయుటకు కార్పొరేషన్ కి సర్వాధికారములు కలవు.

6. టెండరు వేలం లో అధిక ధర పొందినవారు, టెండరు మొత్తం సొమ్ములో 1/4వ వంతు మరుసటి దినమున చెల్లించవలెను. లబ్దిదారునకు ఖరారు అయిన మొత్తము సరుకునకు 10 రోజులలోగా అనగా 20. 01. 2020 పూర్తి సొమ్ము చెల్లించి తీసుకుని వెళ్లవలెను. అట్లుకానిచో ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ధరావత్తు సొమ్ము పై ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు.

7. టెండరు ప్రకటనలో ఉన్న సరుకును గన్నవరం, గుంటూరు మరియు ఒంగోలు యూనిట్ గోడౌన్లలో, ఆఫీస్ పనివేళల్లో అనగా ఉదయం గం.10-30 నుండి సాయంత్రం గం.5-00 ల వరకు కావలసినవారు స్వయముగా చూసుకొనవచ్చును.

8. మొలకరాని శుద్ధిచేసిన పైన తెలిపిన రకములు విషపూరితమైన మందులతో శుద్ధిచేయబడినవి. కొనుగోలుదారులు "**ఆహారమునకు గాని, పశుదాణాకు గాని వాడరాదు.**" సరుకులు తీసుకుని వెళ్లేముందు సంచులకు ఉన్న లేబుల్స్ తీసివేయవలెను.

9. ధరావత్తు సొమ్ము చెల్లించినవారు మాత్రమే టెండరు మరియు వేలంలో పాల్గొనుటకు అర్హులు.

10. ఎట్టికారణము లేకనే టెండరు పూర్తిగా కానీ, పాక్షికముగా కానీ రద్దు చేయుటకు కార్పొరేషన్ వారికి సర్వాధికారములు కలవు.

11. పై టెండరు విషయములో ఏమైనా తేడా వచ్చిన యెడల వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, విజయవాడ వారి నిర్ణయమే ఖరారు అగును.

టెండరుదారుడు కొనదలచిన
వెలపట్టిక జతపరచడమైనది

మేనేజరు (P, M & QC),
ఏ. పి. ఎస్. ఎస్. డి. సి. లిమిటెడ్,
విజయవాడ.

## ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ.
## ప్రధానకార్యాలయము, ప్రసాదంపాడు, విజయవాడ.

మొలకరాని విత్తనముల పరిమాణమునకు టెండరుదారుడు కొనదలచిన వెలపట్టిక:

| వరుస సంఖ్య | సరుకు వున్న ప్రదేశం | సరుకుల వివరములు | మొత్తము పరిమాణము (క్వింటాల్లో) | క్వింటాలు ఒక్కింటికి టెండరుదారుడు కొనదలచిన రేటు ( రూపాయలలో ) |
|---|---|---|---|---|
| 1. | గన్నవరం | మినుములు LBG-752 | 500.00 | |
| 2. | | | 500.00 | |
| 3. | | | 500.00 | |
| 4. | | | 500.00 | |
| 5. | | | 451.12 | |
| 6. | గుంటూరు | మినుములు LBG-752 | 438.26 | |
| 7. | ఒంగోలు | మినుములు LBG-752 | 27.64 | |

నిబంధనలు:

పైన సూచించిన రేట్లు విత్తనాభివృద్ధి సంస్థ వారి నిబంధనలకు మరియు షరతులకు సమ్మతించి పై సరుకులను పూర్తి పైకము చెల్లించి **పది రోజుల్లో** అనగా 20.01.2020 తేదీ లోపు తీసుకుని వెళ్లగలవాడను. లేనిచో ధరావత్తు సొమ్ము విత్తనాభివృద్ధి సంస్థ వారు తిరిగి ఇవ్వనక్కర్లేదని తెలియజేయుచున్నాను.

టెండరుదారుని సంతకము:

అడ్రస్సు:

సెల్ నెంబరు